# లేవీయ కాండము 14వ అధ్యాయము

## కుష్ఠమును గూర్చిన విధి

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 కుష్ఠరోగి పవిత్రుడని నిర్ణయించిన దినమున వానిగూర్చిన విధి యేదనగా, యాజకుని యొద్దకు వానిని తీసికొని రావలెను. 3 యాజకుడు పాళెము వెలుపలికి పోవలెను. యాజకుడు వానిని చూచినప్పుడు కుష్ఠ పొడ బాగుపడి కుష్ఠరోగిని విడిచిన యెడల 4 యాజకుడు పవిత్రత పొందగోరువాని కొరకు సజీవమైన రెండు పవిత్ర పక్షులను దేవ దారు కఱ్ఱను రక్తవర్ణముగల నూలును హిస్సోపును తెమ్మని ఆజ్ఞాపింపవలెను. 5 అప్పుడు యాజకుడు పారు నీటిపైని మంటిపాత్రలో ఆ పక్షులలో ఒకదానిని చంపనాజ్ఞాపించి6 సజీవమైన పక్షిని ఆ దేవదారు కఱ్ఱను రక్తవర్ణముగల నూలును హిస్సోపును తీసికొని పారు నీటిపైని చంపిన పక్షిరక్తములో వాటని సజీవమైన పక్షిని ముంచి 7 కుష్ఠ విషయములో పవిత్రత పొందగోరు వాని మీద ఏడుమారులు ప్రోక్షించి వాడు పవిత్రుడని నిర్ణయించి సజీవమైన పక్షి ఎగిరిపోవునట్లు దానిని వదిలివేయవలెను. 8 అప్పుడు పవిత్రత పొందగోరువాడు తన బట్టలు ఉదుకుకొని తన రోమమంతటిని క్షౌరము చేసికొని నీళ్లతో స్నానముచేసి పవిత్రుడగును. తరువాతవాడు పాళెములోనికి వచ్చి తన గుడారము వెలుపల ఏడు దినములు నివసింపవలెను. 9ఏడవనాడు తన రోమమంతటిని తన తలను తన గడ్డమును తన కనుబొమ లను క్షౌరము చేసికొనవలెను. తన రోమమంతటిని క్షౌరము చేసికొని బట్టలు ఉదుకుకొని యొదలు నీళ్లతో కడుగుకొని పవిత్రుడగును.

**Leviticus 14:** ***Of declaring the leper to be clean.*** 14:1 And the LORD spake unto Moses, saying, 14:2 This shall be the law of the leper in the day of his cleansing: He shall be brought unto the priest: 14:3 And the priest shall go forth out of the camp; and the priest shall look, and, behold, *if* the plague of leprosy be healed in the leper; 14:4 Then shall the priest command to take for him that is to be cleansed two birds alive *and* clean, and cedar wood, and scarlet, and hyssop: 14:5 And the priest shall command that one of the birds be killed in an earthen vessel over running water: 14:6 As for the living bird, he shall take it, and the cedar wood, and the scarlet, and the hyssop, and shall dip them and the living bird in the blood of the bird *that was* killed over the running water: 14:7 And he shall sprinkle upon him that is to be cleansed from the leprosy seven times, and shall pronounce him clean, and shall let the living bird loose into the open field. 14:8 And he that is to be cleansed shall wash his clothes, and shave off all his hair, and wash himself in water, that he may be clean: and after that he shall come into the camp, and shall tarry abroad out of his tent seven days. 14:9 But it shall be on the seventh day, that he shall shave all his hair off his head and his beard and his eyebrows, even all his hair he shall shave off: and he shall wash his clothes, also he shall wash his flesh in water, and he shall be clean.

## పవిత్రత పొందగోరువాని అపరాధ పరిహారార్థబలి

10 ఎనిమిదవ నాడు వాడు నిర్దోషమైన రెండు మగ గొఱ్ఱెపిల్లలను నిర్దోషమైన యేడాది ఆడు గొఱ్ఱెపిల్లను నైవేద్యమునకై నూనె కలిసిన మూడు పదియవ వంతుల గోధుమపిండిని ఒక అర్ధసేరు నూనెను తీసికొని రావలెను. 11 పవిత్ర పరచు యాజకుడు పవిత్రత పొందగోరు మనుష్యుని వాటితో ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమున యెహోవా సన్నిధికి తీసికొని రావలెను. 12అప్పుడు యాజకుడు ఒక మగగొఱ్ఱెపిల్లను అర్ధసేరు నూనెను తీసికొని అపరాధ పరిహారార్థబలిగా వాటిని దగ్గరకు తెచ్చి అల్లాడింపవలెను. 13అతడుపాపపరి హారార్థబలి పశువును దహన బలిపశువును వధించు పరిశుద్ధస్థలములో ఆ గొఱ్ఱెపిల్లను వధింపవలెను. పాప పరిహారార్థమైనదానివలె అపరాధపరిహారార్థమైనదియు యాజకుని దగును; అది అతి పరిశుద్ధము. 14అప్పుడు యాజకుడు అపరాధపరిహారార్థమైనదాని రక్తములో కొంచెము తీసి పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటన వ్రేలిమీదను, దానిని చమరవలెను. 15 మరియు యాజకుడు అర్ధసేరు నూనెలో కొంచెము తీసి తన యెడమ అరచేతిలో పోసికొనవలెను. 16 అప్పుడు యాజకుడు తన యెడమ అరచేతిలో నున్న నూనెలో తన కుడిచేతి వ్రేలు ముంచి యెహోవా సన్నిధిని ఏడుమారులు తన వ్రేలితో ఆ నూనెలో కొంచెము ప్రోక్షింపవలెను. 17 యాజకుడు తన అరచేతిలోనున్న కొదువనూనెలో కొంచెము తీసికొని పవిత్రత పొందగోరు వాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటనవ్రేలిమీదను ఉన్న అపరాధపరిహారార్థ బలిపశువు యొక్క రక్తము మీద చమరవలెను. 18 అప్పుడు యాజకుడు తన అరచేతిలోనున్న కొదువ నూనెను పవిత్రత పొందగోరువాని తల మీద చమరవలెను. అట్లు యాజకుడు యెహోవా సన్నిధి వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. 19 అప్పుడు యాజకుడు పాప పరిహారార్థబలి అర్పించి అపవిత్రత పోగొట్టుకొని పవిత్రత పొందగోరువాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసిన తరువాత వాడు దహనబలి పశువును వధింపవలెను. 20 యాజకుడు దహనబలి ద్రవ్యమును నైవేద్యమును బలిపీఠముమీద అర్పింపవలెను. అట్లు యాజకుడు వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వాడు పవిత్రుడగును. 21 వాడు బీదవాడై పైచెప్పినదంతయు తేజాలని యెడల తన నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగుటకై వాడు అల్లాడించుటకు అపరాధ పరిహారార్థబలిగా ఒక గొఱ్ఱెపిల్లను నైవేద్యముగా తూములో పదియవందు

నూనెతో కలిసిన గోధుమపిండిని ఒక అర్ధసేరు నూనెను 22 వారికి దొరకగల రెండు తెల్లగువ్వలనేగాని రెండు పావురపు పిల్లలనేగాని,
అనగా పాపపరిహారార్థబలిగా ఒకదానిని దహనబలిగా ఒక దానిని తీసికొని రావలెను. 23 వాడు పవిత్రత పొంది ఎనిమిదవనాడు
యెహోవా సన్నిధికి ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునకు యాజకుని యొద్దకు వాటిని తీసికొనిరావలెను. 24 యాజకుడు అపరాధ
పరిహారార్థబలియగు గొఱ్ఱెపిల్లను అర్ధసేరు నూనెను తీసికొని అల్లాడించు అర్పణముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడింపవలెను.
25 అప్పుడతడు అపరాధపరిహారార్థబలియగు గొఱ్ఱెపిల్లను వధింపవలెను. యాజకుడు ఆ అపరాధ పరిహారార్థబలిపశువు యొక్క రక్త
ములో కొంచెము తీసికొని, పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటన
వ్రేలిమీదను దానిని చమరవలెను. 26 మరియు యాజకుడు ఆ నూనెలో కొంచెము తన యెడమ అరచేతిలో పోసికొని 27 తన యెడమ
చేతిలో నున్న ఆ నూనెలో కొంచెము తన కుడివ్రేలితో యెహోవా సన్నిధిని ఏడుమారులు ప్రోక్షింపవలెను. 28 మరియు యాజకుడు తన
అరచేతిలోనున్న నూనెలో కొంచెము పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి
బొటనవ్రేలిమీదను ఆ అపరాధ పరిహారార్థ బలిపశువుయొక్క రక్తమున్నచోటను వేయవలెను. 29 యాజకుని అరచేతిలో నున్న కొదువ
నూనెను అతడు పవిత్రత పొందగోరువానికి యెహోవా సన్నిధిని ప్రాయశ్చిత్తము కలుగజేయుటకు వాని తలమీద పోయవలెను.
30 అప్పుడు వానికి దొరకగల ఆ తెల్లగువ్వలలోనేగాని పావురపు పిల్లలోనేగాని ఒకదాని నర్పింపవలెను. 31 తన నైవేద్యముగాక వాటిలో
తనకు దొరకగల పాపపరిహారార్థబలిగా ఒకదానిని దహనబలిగా ఒకదానిని అర్పింపవలెను. అట్లు యాజకుడు పవిత్రత పొందగోరువాని
నిమిత్తము యెహోవా సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయవలెను. 32 కుష్ఠ పొడ కలిగినవాడు పవిత్రత పొందతగినవాటిని సంపాదింపలేని
యెడల వాని విషయమైన విధి యిదే. 33 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 34– నేను స్వాస్థ్యముగా
మీకిచ్చుచున్న దేశమునకు మీరు వచ్చిన తరువాత, మీ స్వాస్థ్యమైన దేశములోని యే యింటనైనను నేను కుష్ఠుపొడ కలుగుజేసిన
యెడల 35 ఆ యింటి యజమానుడు యాజకుని యొద్దకు వచ్చి – నా యింటిలో కుష్ఠుపొడవంటిది నాకు కనబడెనని అతనికి తెలియ
చెప్పవలెను. 36 అప్పుడు ఆ యింటనున్నది యావత్తును అపవిత్రము కాకుండునట్లు, యాజకుడు ఆ కుష్ఠుపొడను చూచుటకు రాక
మునుపు అతడు ఆ యిల్లు వట్టిదిగా చేయనాజ్ఞాపింపవలెను. ఆ తరువాత యాజకుడు ఆ యిల్లు చూచుటకై లోపలికి వెళ్లవలెను.
37 అతడు పొడచూచినప్పుడు ఆ పొడ యింటి గోడలయందు పచ్చదాళుగానైనను ఎఱ్ఱదాళుగానైనను ఉండు పల్లపు చారలు గలదై
గోడకంటె పల్లముగా ఉండిన యెడల 38 యాజకుడు ఆ యింటనుండి యింటివాకిటికి బయలువెళ్లి ఆ యిల్లు ఏడు దినములు మూసి
యుంచవలెను. 39 ఏడవనాడు యాజకుడు తిరిగి వచ్చి దానిని చూడవలెను. అప్పుడు ఆ పొడ యింటి గోడలయందు వ్యాపించినదైన
యెడల 40 యాజకుని సెలవు చొప్పున ఆ పొడగల రాళ్లను ఊడదీసి ఊరివెలుపలనున్న అపవిత్రస్థలమున పారవేయవలెను.
41 అప్పుడతడు ఆ యింటిలోపలను చుట్టు గోడలను గీయింపవలెను. వారు గీసిన పెల్లలను ఊరివెలుపలనున్న అపవిత్ర స్థలమున
పారబోసి 42 వేరురాళ్లను తీసికొని ఆ రాళ్లకు ప్రతిగా చేర్చవలెను. అతడు వేరు అడుసును తెప్పించి ఆ యింటిగోడకు పూయింపవలెను.
43 అతడు ఆ రాళ్లను ఊడదీయించి యిల్లు గీయించి దానికి అడుసును పూయించిన తరువాత ఆ పొడ తిరిగి ఆ యింట బయలుపడిన
యెడల 44 యాజకుడు వచ్చి దాని చూడవలెను. అప్పుడు ఆ పొడ ఆ యింట వ్యాపించిన యెడల అది ఆయింటిలో కొరుకుడు కుష్ఠము;
అది అపవిత్రము. 45 కాబట్టి అతడు ఆ యింటిని దాని రాళ్లను కఱ్ఱలను సున్నమంతటిని పడగొట్టించి ఊరి వెలుపలనున్న అపవిత్ర
స్థలమునకు వాటిని మోయించి పారబోయింపవలెను. 46 మరియు ఆ యిల్లు పాడువిడిచిన దినములన్నియు దానిలో ప్రవేశించువాడు
సాయంకాలమువరకు అపవిత్రుడగును. 47 ఆ యింట పండుకొనువాడు తన బట్టలు ఉదుకుకొనవలెను. ఆ యింట భోజనము చేయు
వాడు తన బట్టలు ఉదుకుకొనవలెను. 48 యాజకుడు వచ్చి లోపల ప్రవేశించి చూచునప్పుడు ఆ యింటికి అడుసు వేసిన తరువాత ఆ
పొడ యింటిలో వ్యాపింపక పోయిన యెడల, పొడ బాగుపడెను గనుక ఆ యిల్లు పవిత్రమని యాజకుడు నిర్ణయింపవలెను. 49 ఆ
యింటి కొరకు పాపపరిహారార్థబలి అర్పించుటకు అతడు రెండు పక్షులను దేవదారు కఱ్ఱను రక్తవర్ణపు నూలును హిస్సోపును తీసికొని
50 పారు నీటిపైన మంటిపాత్రలో ఆ పక్షులలో ఒకదానిని వధించి 51 ఆ దేవదారు కఱ్ఱను హిస్సోపును రక్తవర్ణపు నూలును సజీవమైన
పక్షిని తీసికొని వధింపబడిన పక్షి రక్తములోను పారు నీటిలో వాటని ముంచి ఆ యింటిమీద ఏడు మారులు ప్రోక్షింపవలెను. 52 అట్లు
ఆ పక్షి రక్తముతోను ఆ పారు నీటితోను సజీవమైన పక్షితోను దేవదారు కఱ్ఱతోను హిస్సోపుతోను రక్తవర్ణపు నూలుతోను ఆ యింటి
విషయములో పాపపరిహారార్థబలి అర్పింపవలెను. 53 అప్పుడు సజీవమైన పక్షిని ఊరివెలుపల నెగర విడువవలెను. అట్లు అతడు ఆ
యింటికి ప్రాయశ్చిత్తము చేయగా అది పవిత్రమగును. 54 ప్రతివిధమైన కుష్ఠుపొడను గూర్చియు, బొబ్బను గూర్చియు55 వస్త్ర కుష్ఠమును
గూర్చియు, వస్త్రమునకైననుఇంటికైనను కలుగు కుష్ఠమును గూర్చియు,56 వాపును గూర్చియు, పక్కునుగూర్చియు, నిగనిగలాడు మచ్చను
గూర్చియు, 57 ఒకడు ఎప్పుడు అపవిత్రుడగునో, యెప్పుడు పవిత్రుడగునో తెలియజేయుటకు ఇది కుష్ఠమును గూర్చిన విధి.

***The sacrifices to be offered by him.*** 14:10 And on the eighth day he shall take two he lambs without blemish, and one ewe lamb of the first year without blemish, and three tenth deals of fine flour *for* a meat offering, mingled with oil, and one log of oil. 14:11 And the priest that maketh *him* clean shall present the man that is to be made clean, and those things, before the

LORD, *at* the door of the tabernacle of the congregation: 14:12 And the priest shall take one he lamb, and offer him for a trespass offering, and the log of oil, and wave them *for* a wave offering before the LORD: 14:13 And he shall slay the lamb in the place where he shall kill the sin offering and the burnt offering, in the holy place: for as the sin offering *is* the priest's, *so is* the trespass offering: it *is* most holy: 14:14 And the priest shall take *some* of the blood of the trespass offering, and the priest shall put *it* upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot: 14:15 And the priest shall take *some* of the log of oil, and pour *it* into the palm of his own left hand: 14:16 And the priest shall dip his right finger in the oil that *is* in his left hand, and shall sprinkle of the oil with his finger seven times before the LORD: 14:17 And of the rest of the oil that *is* in his hand shall the priest put upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot, upon the blood of the trespass offering: 14:18 And the remnant of the oil that *is* in the priest's hand he shall pour upon the head of him that is to be cleansed: and the priest shall make an atonement for him before the LORD. 14:19 And the priest shall offer the sin offering, and make an atonement for him that is to be cleansed from his uncleanness; and afterward he shall kill the burnt offering: 14:20 And the priest shall offer the burnt offering and the meat offering upon the altar: and the priest shall make an atonement for him, and he shall be clean. 14:21 And if he *be* poor, and cannot get so much; then he shall take one lamb *for* a trespass offering to be waved, to make an atonement for him, and one tenth deal of fine flour mingled with oil for a meat offering, and a log of oil; 14:22 And two turtledoves, or two young pigeons, such as he is able to get; and the one shall be a sin offering, and the other a burnt offering. 14:23 And he shall bring them on the eighth day for his cleansing unto the priest, unto the door of the tabernacle of the congregation, before the LORD. 14:24 And the priest shall take the lamb of the trespass offering, and the log of oil, and the priest shall wave them *for* a wave offering before the LORD: 14:25 And he shall kill the lamb of the trespass offering, and the priest shall take *some* of the blood of the trespass offering, and put *it* upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot: 14:26 And the priest shall pour of the oil into the palm of his own left hand: 14:27 And the priest shall sprinkle with his right finger *some* of the oil that *is* in his left hand seven times before the LORD: 14:28 And the priest shall put of the oil that *is* in his hand upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot, upon the place of the blood of the trespass offering: 14:29 And the rest of the oil that *is* in the priest's hand he shall put upon the head of him that is to be cleansed, to make an atonement for him before the LORD. 14:30 And he shall offer the one of the turtledoves, or of the young pigeons, such as he can get; 14:31 *Even* such as he is able to get, the one *for* a sin offering, and the other *for* a burnt offering, with the meat offering: and the priest shall make an atonement for him that is to be cleansed before the LORD. 14:32 This *is* the law *of him* in whom *is* the plague of leprosy, whose hand is not able to get *that which pertaineth* to his cleansing. 14:33 And the LORD spake unto Moses and unto Aaron, saying, 14:34 When ye be come into the land of Canaan, which I give to you for a possession, and I put the plague of leprosy in a house of the land of your possession; 14:35 And he that owneth the house shall come and tell the priest, saying, It seemeth to me *there is* as it were a plague in the house: 14:36 Then the priest shall command that they empty the house, before the priest go *into it* to see the plague, that all that *is* in the house be not made unclean: and afterward the priest shall go in to see the house: 14:37 And he shall look on the plague, and, behold, *if* the plague *be* in the walls of the house with hollow strakes, greenish or reddish, which in sight *are* lower than the wall; 14:38 Then the priest shall go out of the house to the door of the house, and shut up the house seven days: 14:39 And the priest shall come again the seventh day, and shall look: and, behold, *if* the plague be spread in the walls of the house; 14:40 Then the priest shall command that they take away the stones in which the plague *is,* and they shall cast them into an unclean place without the city: 14:41 And he shall cause the house to be scraped within round about, and they shall pour out the dust that they scrape off without the city into an unclean place: 14:42 And they shall take other stones, and put *them* in the place of those stones; and he shall take other morter, and shall plaister the house. 14:43 And if the plague come again, and break out in the house, after that he hath taken away the stones, and after he hath scraped the house, and after it is plaistered; 14:44 Then the priest shall come and look, and, behold, *if* the plague be spread in the house, it *is* a fretting leprosy in the house: it is unclean. 14:45 And he shall break down the house, the stones of it, and the timber thereof, and all the morter of the house; and he shall carry *them* forth out of the city into an unclean place. 14:46 Moreover he that goeth into the house all the while that it is shut up shall be unclean until the even. 14:47 And he that lieth in the house shall wash his clothes; and he that eateth in the house shall wash his clothes. 14:48 And if the priest shall come in, and look *upon it,* and, behold, the plague hath not spread in the house, after the house was plaistered: then the priest shall pronounce the house clean, because the plague is healed. 14:49 And he shall take to cleanse the house two birds, and cedar wood, and scarlet, and hyssop: 14:50 And he shall kill the one of the birds in an earthen vessel over running water: 14:51 And he shall take the cedar wood, and the hyssop, and the scarlet, and the living bird, and dip them in the blood of the slain bird, and in the running water, and sprinkle the house seven times: 14:52 And he shall cleanse the house with the blood of the bird, and with the running water, and with the living bird, and with the cedar wood, and with the hyssop, and with the scarlet: 14:53 But he shall let go the living bird out of the city into the open fields, and make an atonement for the house: and it shall be clean. 14:54 This *is* the law for all manner of plague of leprosy, and scall, 14:55 And for the leprosy of a garment, and of a house, 14:56 And for a rising, and for a scab, and for a bright spot: 14:57 To teach when *it is* unclean, and when *it is* clean: this *is* the law of leprosy.